

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
ఆదివారం | 7 డిసెంబర్ 2025




# ఉంటే కడప, లేదంటే రాజంపేట జిల్లా కేంద్రం

**-జడ్పీ సమావేశంలో కుండ బద్దలు కొట్టిన ఒంటిమిట్ట జడ్పిటిసి**

**-రాయచోటి వద్దు, కడప రాజంపేటే ముద్దు**

**-కడప జిల్లా సర్వసభ్య సమావేశంలో యువ జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి ప్రసంగం**

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఎప్పుడొచ్చాము కాదన్నా బుల్లెట్ దిగిందా లేదా అనే సినిమా డైలాగు లాగా రాజకీయాల్లో ఎప్పుడొచ్చామని కాదు తనకు ఓటేసిన ప్రజల అభిప్రాయాలను అందరి ముందు కొండలు బద్దలు కొట్టి శభాష్ అనిపించుకున్నారు ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి. ప్రస్తుతం ఎక్కడ చూసినా జిల్లా కేంద్రం అంశం, సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు కడప రెవిన్యూ మిగతా 2లో








# దొంతం శివపై వ్యక్తిగత విమర్శలు తగవు

**-రాజంపేటకు అన్యాయం చేసింది వైసీపీ కాదా**

**-జగన్మోహన్ రెడ్డి తప్పు చేశారని ఒప్పుకొని ఇతరులపై విమర్శలు చేయాలి**

**-రాజంపేట ద్రోహం చేసిన పార్టీలో ఉంటూ దీక్షలు ఎందుకు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** టిడిపి సీనియర్ నాయకులు దొంతం శివపై వ్యక్తిగత విమర్శలు తగవని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ హితవు పలికారు. దొంతం శివ పై వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై స్పందిస్తూ శనివారం టిడిపి కార్యాలయంలోవారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అన్ని అర్హతలు ఉన్నటువంటి రాజంపేటను విస్మరించి రాయచోటిని జిల్లా చేసి రాజంపేట ప్రజల ఆకాంక్షను విస్మరించిన వైసిపి ప్రజా ప్రతినిధులను ఉన్నటువంటి అడిగే హక్కు రాజంపేట లోని ప్రతి పౌరుడికి ఉందని అన్నారు. అందులో భాగంగానే మాట్లాడిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు దొంతం శివ పై వ్యక్తిగతంగా దూషించడం సమంజసం కాదన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాజంపేటగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు.

వైసిపి ప్రజా ప్రతినిధులు అన్నమయ్య జిల్లా కేంద్రం కోసం ఉద్యమంలో పాల్గొనేటప్పుడు తమ పదవులకు రాజీనామా చేసి పాల్గొనాలని సూచించారు. నాయకుల మెప్పుకోసం దొంతం శివ పై వ్యక్తిగత దూషణలు సబబు కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ పట్టణ కార్యనిర్వాహ కార్యదర్శి జడ మధు, తోకంచి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు**

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** సమాజంలోని పేదలు,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందంటే అందుకు కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చమర్తి మాట్లాడుతూ అణగారిన వర్గాల స్వరం బలంగా వినిపిస్తుందంటే అందుకు కారణం కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ అని,అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల రక్షణ లభించడం వెనుక అంబేద్కర్ కృషి ఎనలేనిదనే అభిప్రాయాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని,ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఒంటిమిట్టకు 11వ మహా పాదయాత్ర



**నందలూరు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి 11వ మహా పాదయాత్ర ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం వరకు ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితి గా జరుగుతుంది. అందులో భాగంగా శనివారం అకేపాటి ఎస్టేట్ నుండి ఉదయం అట్టహాసం గా భక్తుల గోవిందా నామాల మధ్య ప్రారంభం అయింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజక వర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశ్యం తో ప్రతి సంవత్సరం దేవ దేవునికి వద్దకు పాద యాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పాదయాత్రలో రైల్వే కోడూరు మాజీ శాసన సభ్యులు కోరముట్ల శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. వారిరాక సందర్భంగా మండల వైసిపి నాయకులు ఘజ మాల వేసి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యూత్ కార్యదర్శి పునగాని గుణ యాదవ్, నాయకులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, అఖిల్, అనాల మధు యాదవ్, మండల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువులు,మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

### - పీలేరు ఏ.డి.ఏ రమణారావు వెల్లడి



**బి. కొత్తకోట,మేజర్ న్యూస్:** సామాజిక తనిఖీలలో భాగంగా శనివారం బి.కొత్తకోటలోని పలు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలలో పీలేరు ఏ.డి.ఏ రమణారావు, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులు,ఎరువులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏ.డి.ఏ రమణారావు హెచ్చరించారు.అనంతరం ఏ.డి.ఏ రమణారావు మాట్లాడుతూ దుకాణదారులు ప్రతి ఒక్కరూ ఎరువులు,క్రిమిసంహారక మందులు అధిక ధరలకు అమ్మిన,నిషేధిత బయో మందులు,ఎరువులు విక్రయాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా దుకాణదారులు కొనుగోలు,అమ్మకాలు,ప్రస్తుత నిల్వ,రిజిష్టర్లలో కచ్చితంగా పొందుపరచాలని,ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే క్రమంగా బిల్లులు కూడా ఇవ్వాలని,తూకాలలో తేడాలు ఉండరాదని తెలిపారు.రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా అవగాహన పొంది,రైతులు పంట మార్పిడి,ఆరుతడి పంటలు,ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఏ.డి.ఏ వెంట బి.కొత్తకోట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఉన్నారు.

## పాఠశాల రికార్డుల్లో విద్యార్థుల పేర్లు తప్పుల సవరణకు మార్చి 31 వరకు అవకాశం

**కేవి పల్లి మేజర్ న్యూస్:** పాఠశాలల్లోని రికార్డులను సవరించే అధికారాన్ని మండల, డిప్యూటీ విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు గేడ్-2లకు కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ అవకాశం కల్పించింది. అపార్ ఐడీల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రికార్డుల్లో మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంటి పేరు, విద్యార్థులు, తల్లిదండ్రుల పేర్లు, ఇతర వివరాలు ఆధార్ సరిపోలకపోవడంతో అపార్ ఐడీ కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల రికార్డులను సవరించేందుకు ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, హెచ్ఎంలకు పాఠశాల విద్యాశాఖ అధికారం కల్పించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంఈఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపా ధ్యాయులు, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు డిప్యూటీ విద్యాధికారికి ఈ అధికారాలు కల్పించింది.

## ఉరి వేసుకొని విద్యార్థిని మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీ లో నాలుగో సంవత్సరం చదువుతున్న కనపర్తి కీర్తి రెడ్డి (21) శనివారం సాయంత్రం ఉరి వేసుకొని మృతి చెందింది.మృతురాలు స్వగ్రామం చిట్వేల్ దగ్గర పొందలూరు కాగా తండ్రి జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లడంతో తల్లి పిల్లలు చదువుల నిమిత్తం బోయనపల్లి లో అద్దెకు ఉంటూ పిల్లలను చదివించుకుంటున్నారు. మధ్యాహ్నం సమయంలో భోజనం చేసి నిద్రించే గదికి వెళ్లడంతో , ఎంతసేపటికి గది తెరవకపోవడంతో అనుమానం వచ్చి తల్లి తలుపులు తీయగా కూతురు ఫ్యాన్ ఉరేసుకొని కనిపించింది. హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉంటే కడప, లేదంటే రాజంపేట జిల్లా కేంద్రం

**(మొదటి పేజీ తరువాయి)**డివిజన్ నుంచి రాజంపేట రెవిన్యూ డివిజన్ కు మార్చడం పట్ల అనేక భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కొంతమంది ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలని టిడిపి బడా నాయకులను కోరుతున్న సమయంలో రాజకీయాలలో ఇప్పుడిప్పుడే ఓనామాలు నేర్చుకుంటున్న ఇటీవల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకుడు ముద్దుకృష్ణారెడ్డి జడ్పీ సమావేశంలో తమను కడపలోనే ఉంచాలని, లేదంటే రాజంపేటలో జిల్లా కేంద్రం చేస్తే అభ్యంతరం లేదని, తమ ప్రజల అభిప్రాయాలను కచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలని తెలియజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా జడ్పి సర్వసభ్య సమావేశం శనివారం ఒంటిమిట్టలో ఘనంగా జరిగింది. సమావేశంలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల భవిష్యత్తుపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ఏ. ముద్దుకృష్ణారెడ్డి గౌరవప్రసంగం చేసి, , కడప జిల్లాలోనే ఒంటిమిట్ట కొనసాగించాలి, లేకుంటేరాజంపేటను జిల్లా కేంద్రంగా అధికారికంగా ప్రకటించాలి అని స్పష్టంగా తీర్మానంగా ప్రకటించారు. ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ, “ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక సౌకర్యాలు, చారిత్రక సంబంధాలు రాజంపేటకే అనుకూలంగా ఉన్నాయి. రాయచోటి కేంద్రంగా నిర్ణయం తీసుకోవడం ప్రజా హితానికి వ్యతిరేకం. రాజంపేట కేంద్రంగా కొనసాగించడం వల్ల మాత్రమే సమగ్ర పరిపాలన, ప్రజా సౌకర్యాలు, అభివృద్ధి పనులు సముచితంగా కొనసాగుతాయి” అని స్పష్టంగా చెప్పారు.సభలోని ఇతర జడ్పిటిసిలు, ప్రజా ప్రతినిధులు ముద్దుకృష్ణారెడ్డి వాదనకు మద్దతు తెలిపారు. తీర్మానంపై సభలో హర్షోద్వేగం నెలకొంది. సమావేశం అనంతరం ప్రాంగణంలో కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. అందులో “జై తెలుగుదేశం%౯% జై జై తెలుగుదేశం”, అలాగే “జై జగన్‌మోహన్ రాజు” అనే నినాదాలు వినిపించాయి. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ, ముద్దుకృష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానం %-% ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించాలి, రాజంపేటను జిల్లా కేంద్రంగా అధికారికంగా ప్రకటించాలి, రాయచోటి కేంద్రం వద్దు %-% అని ఖచ్చితంగా నిర్ణయించబడింది. ఈ తీర్మానం స్థానిక ప్రజల మద్దతును పొందడంతో పాటు, అభివృద్ధి, భద్రత, పరిపాలన పరంగా కూడా సమగ్ర పరిష్కార మార్గాన్ని అందించనుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఒంటిమిట్ట %-% సిద్ధవటం మండలాల ప్రజలు, రాజంపేట కేంద్రం నిర్ణయానికి గట్టి మద్దతు తెలుపుతూ, తమ భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తారని ముద్దుకృష్ణారెడ్డి స్పష్టంగా తెలిపారు. ఈ తీర్మానం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజా అభిప్రాయం. మొత్తానికి ప్రజాభిప్రాయాన్ని నిర్భయంగా ప్రకటించడానికి అనుభవంతో పని లేదు ప్రజా సమస్యలపై ప్రాంతా అభివృద్ధి ప అవగాహన ఉంటే చాలని ముద్దు కృష్ణారెడ్డి నిరూపించారు.

## కేవి.పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకట శివకుమార్



**కె.వి.పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో, బి.వెంకట శివకుమార్ కె.వి.పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై గా విధుల్లో చేరారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలకు చేరువగా, పారదర్శక పోలీసింగ్ అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకగా, స్థానిక ప్రజలు కూడా కొత్త ఎస్సై బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త అధికారి రాకతో పోలీస్ స్టేషన్ కార్యకలాపాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## ఆపదలో ఉన్న కుటుంబానికి 50,000 ఆర్థిక సహాయం

### -బాధ్యత కుటుంబానికి అండగా నిలిచిన రాజుకుంట నరసింహా



**చిట్వేలి మేజర్ న్యూస్:** ఇటు మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలా పరిధిలోని గట్టుమీద పల్లె ,గ్రామానికి చెందిన అద్దంకి సురేష్, 30, అనే యువకుడు అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ తమిళనాడువేలూరు ఆసుపత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు రాజు కుంట నరసింహ, ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ వారికి ధైర్యాన్ని నింపి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న అన్నా అని పిలిచిన తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మనసు గెలుచుకుంటూ ప్రతి మనిషి సాటి మనిషికి సహాయం అందించే విషయంలో ఈ చేతితో చేసిన సహకారం పక్క చేతికి తెలియకూడదు అన్నదే అతను ఎంచుకున్న మార్గం. ఈ నేపథ్యంలో మృతి చెందిన అద్దంకి సురేష్, కు చిన్నపిల్లలు ఉండడంతో ఆ కుటుంబంలో మరింతగా కష్టాలను గుర్తించిన ఆ గ్రామ ప్రజలు కూడా రాజు కుంట నరసింహా ,కు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించినందుకు గట్టుమీద పల్లి, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలచే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

### - అంకిశెట్టిపల్లి నందు లాంఛంగా ప్రారంభం




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రోగ్రాం ఆఫీసర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి మరియు మదనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్మాన్సూర్,ఎంఈఓ ఎం ప్రభాకర్ రెడ్డి,అంకిశెట్టిపల్లె టిడిపి ఇంచార్జి జంగాల వెంకటరమణలు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ సేవా పథకం యొక్క ప్రాధాన్యత గురించి వాలంటీర్లకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండినే సేవా భావం మరియు సమాజంపైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని వివరించారు.అంతేకాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన ప్రభుత్వ పథకాలు గురించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు వివరంగా వివరించాలని,అది విద్యార్థులుగా తమ బాధ్యతని తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఒక సైనికుడిలా మెలగాలని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని,నేటి విద్యార్థులే రేపటి పౌరులని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు కళాశాల సీనియర్ అధ్యాపకురాలు శివ పార్వతి దేవి,వాణిజ్య శాస్త్రం అధ్యాపకులు పివి రమణలు పాల్గొని తమ అమూల్యమైన సలహాలు సూచనలు వాలంటీర్లకి తెలియజేశారు.చివరిగా ప్రారంభ ఉపన్యాసం ముగించిన తర్వాత ఎన్ఎస్ఎస్ వాలంటర్లతో అంకి శెట్టిపల్లి పంచాయతీలో వీధులలో ఎన్ఎస్ఎస్ ర్యాలీ చేయడం జరిగింది.తర్వాత భోజన విరామం తర్వాత గ్రామ సచివాలయం ఆవరణలో పిచ్చి మొక్కల తొలగించి పరిశుభ్రం చేయడం జరిగింది.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వై.రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ 63వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా మదనపల్లి జిల్లా ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువమంత్రి నారా లోకేష్,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం భారత రాజ్యాంగ సృష్టికర్త బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని,వారి అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో విలువైన హక్కులను పొందుపరిచారని కొనియాడారు.మదనపల్లి జిల్లా ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసే జిల్లాను ప్రకటించిందని ఆనందం వ్యక్తం చేశారు.జిల్లా సాధన కోసం పనిచేసిన ఏకైక నాయకుడు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు ఎస్.నరేంద్రబాబు మాదిగ,ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరేటి వాసు మాదిగ,ఎంఎస్పి టౌన్ ఇన్చార్జ్ వై.రాజా మాదిగ,ప్రసాద్ బాబు 6వార్డు కౌన్సిలర్,కో-ఇంచార్జ్ మనోహర్ మాదిగ,ఎమ్మెస్ పి.రూరల్ ఇంచార్జి శ్రీరాములు మాదిగ,ఎమ్మెస్ పి.నాయకులు పట్టుగూళ్ల రమణ,నాగ,లక్ష్మీపతి,ఎమ్మార్పీ రామసముద్రం మండల అధ్యక్షులు గంగాధర్,కొండప్ప, శ్రీనివాసులు,వెంకటేశు,ఎంఎఎస్పీ నాయకులు,నరేష్,శ్రీరాములుమనోజ్,విశాల్,రాకేష్,ప్రవీణ్,శివ,రాజేంద్ర,దిలీప్,లవకుమార్ మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన పథకానికి విరాళం



నందలూరు మేజర్ న్యూస్ : శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన పథకానికి యద్దల వెంకట నోక్షిత్ పేరు పైన యద్దల విజయ భాస్కర్ కుమారుడు యద్దల శాంతి స్వరూప్ , కోడలు షర్మిల రూపాయలు 75000/- అన్నదాన సేవా ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యనాథ సేవ ట్రస్ట్ చైర్మన్ యద్దల సుబ్బరాయుడు , పల్లె సుబ్రహ్మణ్యం చక్రాల.సాయినాథ్, వంశీకృష్ణ, పెంచలయ్య, వరదయ్య తదితరులు పాల్గొన్నారు

## అమర్నాథ్ రెడ్డి మహా పాదయాత్రలో చిట్వేలి వైసిపి నాయకులు

చిట్వేలి మేజర్ న్యూస్: రాజంపేట శాసనసభ్యులు అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు ఆకేపా టీ అమర్నాథరెడ్డి, ఒంటిమిట్ట, కోదండరామస్వామి మహా పాదయాత్ర సందర్భంగా శనివారం, చిట్వేలి మండలానికి చెందిన వైసిపి నాయకులు చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, వైసీపీ సీనియర్ నాయకులు రమణారెడ్డి, వైసిపి యూత్ మండల ప్రెసిడెంట్ నవీన్, సుబ్రహ్మణ్యం, పాదయాత్రగా వెళు తున్న అమర్నాథరెడ్డి,ని కలిసి పూలమాలవేసి స్వాగత సుమాంజలి పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడి ఆశీర్వాదం ఆయనపై ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఏడుకొండల స్వామి, అన్న ఒంటిమిట్ట ఏకశిలా నగరం కోదండరామస్వామి, అన్న అమర్నాథ్ రెడ్డికి ఎనలేని భక్తి భావం ఉందని భగవంతుడు పై నమ్మకంతో భక్తి శ్రద్ధలతో పాదయాత్ర చేస్తున్న ఆయనకు స్వాగతం పలకడం జరిగిందన్నారు. అనంతరం ఆయనకు సాలువాలతో సత్కరించారు పూలమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య**

**- సిటియం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య మదనపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిటియంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,రోగుల రిజిస్ట్రేషన్,ఔషధాల లభ్యత,ల్యాబ్ పరీక్షల నిర్వహణ,శానిటేషన్ తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి,సీజనల్ వ్యాధులు (డెంగ్యూ,వైరల్ ఫీవర్,మలేరియా మొదలైనవి) ఇతర సంక్రమణ వ్యాధుల నియంత్రణపై వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామ ప్రజల్లో జ్వరం,దగ్గు,తలనొప్పి,నీరసం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలకు తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నీటి నిల్వలను శుభ్రంగా ఉంచడం,దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి విషయాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని,ఓపీ,ఐపీ రోగులను శ్రద్ధగా పరీక్షించి,అవసరమైన మందులు సమయానికి అందించాలని తెలిపారు.ల్యాబ్ పరీక్షలు,రికార్డుల నిర్వహణలో ఏ చిన్న అలసత్వం ఉండ కూడదని ఆదేశించారు.రోగుల సంఖ్య పెరిగే కాలం కావడంతో ప్రతి రోజు ఆరోగ్య పరిస్థితులపై క్షుణ్ణంగా రిపోర్టులు సిద్ధం చేయాలని,గ్రామాల్లో గుర్తించిన జ్వరం కేసులను వెంటనే పీహెచ్ సి కి రెఫర్ చేయాలని సూచించారు.ఏఎన్ఎంలు,సి హెచ్.ఒలు,ఆశాలు కలిసి సమన్వయంతో పనిచేయాలనీ స్పష్టం చేశారు.ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ కృపాలత,వైద్య సిబ్బంది రామచంద్ర, ప్రభాకర్, రమాదేవి,హాకీమ్,ఆనందలు కేంద్రంలో కార్యకలాపాలపై వివరాలను తెలియ జేశారు.

## జడ్పీ సమావేశంలో రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఎంపీపీ రాజమ్మ ప్రస్తావన

సుండుపల్లె మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాయచోటి సుండుపల్లి రోడ్డు కు మరమ్మత్తులు చేయాలని సుండుపల్లి మండల ఎంపీపీ రాజమ్మ ప్రస్తావించారు. అలాగే రాయచోటి సుండుపల్లి మార్గంలోని రోడ్డు చాలా దయనీయ స్థితిలో ఉందని దీంతో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు మృతి చెందారని అందుచేత తక్షణం రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని తెలపడంతో ఆర్ అండ్ బి అధికారులు గతంలో కాంట్రాక్టర్ కొంతమేర పనులు చేసి బిల్లులు రాక అసంతృప్తిగా ఉంచారని ప్రస్తుతం రెండు కోట్ల 75 లక్షలు మంజూరు అయిందని త్వరలో టెండర్లు కు పిలుస్తారని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వద్ద రోడ్డు మడుగును తలపిస్తుందని ఆమె ప్రస్తావించగా కెనరా బ్యాంకు వద్ద నీరు నిల్వ లేకుండా రోడ్డుకు మరమ్మతులు చేయడానికి 19 లక్షల రూపాయల టెండరింగ్ అయిపోయిందని కాంట్రాక్ట్ పనులు వర్షాలు తగ్గిన వెంటనే పనులు మొదలవుతాయని ఆర్ అండ్ బి అధికారులు తెలియజేశారు.



## సుబ్రహ్మణ్యం స్వామికి కృత్తిక పూజలు



చిట్వేలి,మేజర్ న్యూస్: చిట్వేలి నడిబొడ్డులో వెలసిన శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో కృతిక సందర్భంగా శనివారం, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి,కి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. కృతిక సందర్భంగా భక్తులు స్వామి వారి ఆలయానికి చేరుకుని సుబ్రహ్మణ్యం స్వామికి విశేష పూజలు జరిపించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

## ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

**- విద్యకు మించిన సంపద సృష్టిలో లేదు**

**- ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఫోర్డ్ సంస్థ కార్యాలయంలో నిర్వహించు కున్నారు. ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. భారతీయులకు ఓటు హక్కు కల్పించి,ఓటును అమ్ముకొని బానిసలుగా కాకుండా మనుషులుగా సమాజంలో తలఎత్తి జీవించాలని తెలిపిన మహనీయుడన్నారు.విద్యతోనే ఐదుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారన్నారు.విద్యకు మించిన సంపద సృష్టిలో లేదని,బలహీన వర్గాల పిల్లలను చదివించడం ద్వారా నే సమాజంలో గౌరవంగా జీవించగలరని,ఆ స్థానం పిల్లలకు తల్లిదండ్రులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ సిబ్బంది సుభాషిణి,జలజ,హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై వేట కొడవలితో దాడి

లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్: లక్కిరెడ్డిపల్లి మండలంలోని గద్దగుండ్ల రాచపల్లి కు చెందిన గంగరాజుపై సురేష్ అనే వ్యక్తి శనివారం వేట కొడవలితో దాడి చేశారని ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గాయపడిన గంగరాజు తన చెల్లెలి పిల్లలను వదలడానికి అంగన్వాడి కేంద్రానికి వెళ్లాడని అంగన్వాడి కేంద్రం పక్క ఇంటిలో సురేష్ అద్దెకు ఉంటున్నాడని పిల్లలను వదలడానికి వెళ్లిన గంగరాజు పై సురేష్ అనే వ్యక్తి గంగరాజు సెల్ ఫోన్ అడగగా నా సెల్ ఫోన్ ఎందుకు ఇస్తాను అని గంగరాజు అనడంతో దీంతో ప్రతిరోజు మా ఇంటికి వచ్చి తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో గంగరాజుపై వేట కొడవలితో దాడి చేశారని దీంతో గంగరాజు ఎడమ చెయ్యి కి పెద్ద గాయం అయింది దీంతో చుట్టుపక్కల ఉన్నవారు హుటాగొట్టిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించారని అనంతరం పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. రిమ్స్ లో సరైన పరికరాలు లేకపోవడంతో తిరుపతికి తరలించినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు సురేష్ పై కేసు నమోదు చేసి అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



# మదనపల్లె జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఈయూ నాయకులు






**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లి జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం మదనపల్లె జిల్లా సాధనకై శ్రమించిన ఉద్యమకారులను ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,బాస్ వ్యవస్థాపకులు పీటీఎం శివప్రసాద్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),గృహ నిర్మాణ సహకార సంఘం అధ్యక్షులు రెడ్డి షంషీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ గతంలో మదనపల్లి జిల్లా ఏర్పాటుకై జరిగిన ఉద్యమం,ఇక్కడ ప్రజల మనో భావాలను గౌరవించి కూటమి ప్రభుత్వం మదనపల్లెని 27వ జిల్లాగా ప్రకటించింద న్నారు. ఇక్కడి ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిం దన్నారు. ఎంతోమంది మహనీయులు, మహా నుభావులు నడయాడిన నేలని కొనియాడారు. మదనపల్లి జిల్లా ఏర్పాటులో అందరిదీ సమాన పాత్ర ఉందన్నారు. అందరి సహకారంతో మదనపల్లి జిల్లాను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలిలు మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ,100 సంవత్సరాల చరిత్ర కలిగిన మదనపల్లి జిల్లా ఏర్పాటు కావడం వెనుక ఉద్యమ కారుల కృషి ఎంతో ఉందన్నారు. అసెంబ్లీలో తన గళం వినిపించి జిల్లా ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన శాసనసభ్యులు షాజహాన్ భాషాకి నియోజకవర్గం ప్రజల తరపున హృదయపూర్వక శుభాభినందనలు తెలుపుతున్నామన్నారు. మదనపల్లి ప్రాంతానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని,ముఖ్యంగా ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్శిలీహిల్స్,ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషి వ్యాలీ విద్యాసంస్థ,ఐర్లాండ్ ఉక్కు మహిళ అనిబిసెంట్ స్థాపించిన బి.టి కళాశాల, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్,సబ్ కలెక్టర్ కార్యాలయం,సబ్ డివిజనల్ కార్యాలయం ఈ ప్రాంతానికి తలమానికమన్నారు. ఇంత గొప్ప ప్రాంతాన్ని గత వైసిపి ప్రభుత్వం జిల్లాల పునర్విజన విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని,అప్పట్లో మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మదనపల్లి జిల్లా కోసం కూటమి పార్టీలు,ప్రజా సంఘాలు 650 రోజులపాటు ఉద్యమాలు చేస్తే ఉద్యమకారులపై కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబులు మదనపల్లి ప్రత్యేక జిల్లాకు ఆమోదం తెలుపారన్నారు. దీంతో ఇక్కడి ప్రజల దశాబ్దాల కల నెరవేరింది జిల్లా ఉద్యమ సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని సన్మానించుకోవడం సంతోషదాయకమన్నారు. ముమ్ముందు అందరూ సమిష్టిగా పనిచేసి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సారధ్యంలో మదనపల్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుకుని,ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోరాష్ట్రఈయు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి కుమార్,జిల్లా అధ్యక్షుడు సీఏ బాబు,డిపో అధ్యక్షుడు పూల శ్రీనివాసులు,సెక్రటరీ ఎస్.కే.హుస్సేన్,బీసీఎస్ నాయక్, ఎన్.కుమార్, సురేష్,డిపో వన్ జాయింట్ సెక్రటరీ మధు, గ్యారేజీ సెక్రటరీ జాఫర్,నాగరాజ,టిడిపి నాయకులు ముసలికుంట నాగయ్య, జి.వి.నాయుడు, జయరాం యాదవ్,వేమయ్య,డబ్బిగాళ్ల భాస్కర్,రెడ్డి రాయల్,చల్లా చలపతి తదితరులు పాల్గొన్నారు.

# అనగారిని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేశ్ కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్ పిఎఫ్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకత్వంలో శనివారం పీలేరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడా. బి.ఆర్. అంబేద్కర్ (బాబాసాహెబ్) 1956 డిసెంబర్ 6న ఢిల్లీలోని తన నివాసంలో (26 అలిపూర్ రోడ్) నిద్రలోనే మరణించారని, ఆ మహనీయుని మరణం భారత దేశానికి తీరని లోటని కేవలం ఎస్సీ ఎస్టీ లకే కాకుండా భారతదేశంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగం నిర్మించారాని , పీడిత బడుగు బలహీన వర్గాల కోసం, మనువాదం ను నిర్మూలించేందుకుఅనేక పోరాటాలు చేశారని కొనియాడారు నేటి యువతీ యువకులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని పీడిత వర్గాల కొరకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్సీ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు, ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోటవెంకటేష్, ఎమ్మార్పీఎస్ కలకడ మండల అధ్యక్షులు మల్ల హరినాధ, కేవీ పల్లి మండలం అధ్యక్షులు సంధి పోగుల రాము, పీలేరు మండల అధ్యక్షుడు గండికోట రెడ్డి కుమార్, ఎంఎస్పి పీలేరు మండల అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, నరసింహులు, వి హెచ్ పి ఎస్ పీలేరు మండల అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి ఎస్ సుబహాన్, ఎంఆర్పిఎఫ్ యూత్ నరసింహ, బేతపూరి రాము, బెజవాడ రాజా, అమృతపురి నరేష్, బేతపూరి ప్రసాద్, అనిల్. తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కి ఘన నివాళి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం నాడు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు అధ్యక్షతనప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూఅంబేద్కర్ కష్టపడి తయారు చేసి ఈ దేశానికి అందించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కులమతాలకుఅతీతంగాసమసమాజం ఏర్పాటుకు అందరూ కృషి చేయాలన్నారు. ఆయన ఆశించిన పేబ్యాక్ సొసైటీ పిలుపును ఉద్యోగం పొందిన వారందరు అమలు చేయాలని జ్ఞానాన్ని అందరికీ పంచాలని అప్పుడే అంబేద్కర్ కిమనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అన్నిరంగాలలో జనాభా దామాషిన అవకాశాలు కల్పించినప్పుడే వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం లభిస్తుందని అంబేద్కర్ ఆశించిన సమానత్వం ఏర్పడుతుందని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు లాయర్ ఈశ్వర్ ఏపీసిఎల్ సి నాయకులు రెడ్డయ్య సిపిఐ నాయకులు సుధీర్ విశ్వనాథ నాయక్ రజక సంఘంనాయకులుశ్రీనివాసులువడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు జీవానందం శ్రీరాములు కాంగ్రెస్‌నాయకులు చెన్నకృష్ణ ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మహేష్ మహిళా న్యాయవాది వరలక్ష్మి న్యాయవాదులుఆనందకుమార్‌రవిశంకర్ వెంకటరమణ నాగేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులు నాగయ్య లక్ష్మీనారాయణ విద్యార్థి సంఘాల నాయకులు దళిత నాయకులు పాల్గొన్నారు.

# కడప జిల్లా సర్వసభ్య సమావేశంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృఢం సంకల్పంతో ముందుకు వచ్చారు. కడప జిల్లా కలెక్టర్ ,జిల్లాస్థాయి అధికారులు కలిసి సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు. కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు, అరవ శ్రీధర్ హాజరయ్యారు. సమావేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జడ్పిటీసీలు, ఎంపీటీసీలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను సభ ముందుకు తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రోడ్లు, విద్యుత్, పారిశుధ్య సంబంధిత ఇబ్బందులను అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు ప్రారంభించాలని ఆయన సూచించారు. ప్రతి అధికార శాఖ పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు తగిన విధంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు చేసి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం భారత రాజ్యాంగ కర్త , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిపురస్కరించుకునిఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆయన ప్రతిమకు పుష్పాంజలి అర్పించినివాళులు తెలిపారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అపారమని, ఆయన చూపిన మార్గమే సమానత్వ సమాజానికి పునాది అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీటీసీలు,జడ్పిటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం




**పీలేరు మేజర్‌న్యూస్** : బాల్య వివాహ ముక్త్ భారత్ పీలేరుజిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహనా కార్యక్రమం ని స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ స్కూల్ నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యాదులకు బాల్య వివాహం వాళ్ళ కలిగే దుష్పరిణామాలు బాల్య వివాహం వాళ్ళ కలిగే నష్టాలు వివరించారు తరువాత వారితో బల్ వివాహ ముక్త్ భరత్ ప్రతిజ్ఞచేయించడంజరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా బాల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రవి కుమార్, సూపర్ వైజర్,డీసీపియూ సోషల్ వర్కర్‌లావణ్య,స్థానికవర్కర్స్‌స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐ విశ్వనాధ్ లోకేష్‌కు అభినందనలు తెలియజేసిన పీలేరు ఎస్టీ యూనియన్ నాయకులు

**పీలేరు, మేజర్‌న్యూస్:** యర్రవారిపాలెంమండల ఎస్సైగాపీలేరుకు చెందిన విశ్వనాథలోకేష్‌బాధ్యతలుచేపట్టినసందర్భంగా. పీలేరు ఎస్టీ యూనియన్ లీడర్ కాలనీచిన్న ట్రేడ్‌యూనియన్ లీడర్ చిన్నఎల్లప్ప,రవి,మహమ్మద్ అలీకలిసిఅభినందనలుతెలియజేశారు. ఈసందర్భంగాకాలనీ చిన్న మాట్లాడుతూ దగిరి జనకుటుంబంలోజన్మించిపట్టుదలతోచదివిసబ్‌ఇన్స్పెక్టర్‌గా బాధ్య తలుచేపట్టిన లోకేష్‌ను గిరిజన యువతి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.



# రైతు సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- వెలిగల్లు ప్రాజెక్టు నుంచి 350 కోట్లతో త్రాగునీటి సౌకర్యం - 30 కోట్లతో కాలువల ఆధునికీకరణకు ప్రతిపాదనలు - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రైతాంగ సంక్షేమం,వారిఅభివృద్ధి కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నాడు. శనివారం మండల కేంద్రానికి సమీపంలోని వెలిగేళ్ల ప్రాజెక్టులు చేపల వదిలే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడంతో పాటు పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కృషి చేయడం జరుగుతునాదని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి, భూసారాన్ని బట్టి ఎలాంటి పంటలను సాగు చేయాలో ముందుగానే రైతులకు తెలియచేసి తద్వారా అధిక దిగుబడి వచ్చే పంటల ప్రోత్సహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మొదటిసారిగా జల్జీవన్ మెషిన్ ద్వారా 350 కోట్లతో వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డి పల్లి, సంబేపల్లి, రాయచోటి రూరల్, చిన్నమండెం మండలాలకు త్రాగునీరు అందించడానికి టెండర్లు కూడా పూర్తయినాయని త్వరలోని పనులను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే 16 నెలల కాలంలోని జల్జీవన్ పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుంది నీ పేర్కొన్నారు. వైసీపీ నాయకుల నిర్లక్ష్యంతో మంజూరైన మోడల్ స్కూల్ ను కూడా కట్టించలేకపోయారని తద్వారా ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలతో వారు ఆడుకున్నారని తెలిపారు. త్వరలోనే మండలానికి మోడల్ హై స్కూల్ ను మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలతోపాటు గృహాలను మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ సమస్యలను పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో ఉన్న సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులకు రావడంలేదని పలువురు నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ఎవరైతే విధులకు సక్రమంగా రాకుండా ఉంటారు వారికి వెంటనే మెమోలను అందజేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. నాలుగు లక్షల 50 వేలు చేప పిల్లలను ప్రాజెక్టులు వదిలాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారులు సుస్మిత ,సుబ్బ నరసయ్య, మోహన, విలేజ్ ఫిషర్ మాన్ రామాంజలు నాయక్, ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అధ్యాపకుల ప్రత్యేక శిక్షణలో సత్ఫలితాలు : స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగుల ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ద్వారా విద్యార్థుల విద్యా బోధన, మధ్యాహ్నభోజనం, అధ్యాపకుల బోధన సామర్థ్యం పై చర్చించుకునే అవకాశం ఉంటుం దని తద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పరిష్కరించుకునే వెసులుబాటు ఉంటుం దన్నారు. విద్యార్థులు రాబోయే టెన్త్ క్లాస్ పరీక్షల్లో అధ్యాపకుల శిక్షణలో ప్రతిభ కనబరిచి సత్ఫ లితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ త్యాగరాజు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్శిటీలో ముగిసిన అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు శనివారం అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కార్యక్ర మంలో భాగంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రతి విద్యార్థి విద్యా మరియు వృత్తిపరమైన విజయానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను పొందేలా చేస్తుందన్నారు.రెగ్యులర్ అసెస్‌మెంట్‌లు మరియు ఫీడ్‌బ్యాక్ మెకానిజమ్‌లు బోధనా పద్ధతులు, పాఠ్యాంశాల రూపకల్పన మరియుమొత్తంవిద్యా పనితీరును మెరుగుపరచడంలో ఈ అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ సహాయపడతా యన్నారు.వాస్తవ - ప్రపంచ అనువర్తనాలతో విద్యా అభ్యాసాన్ని అనుసంధానించడం ద్వారా ఈ ఓబీఈ పరిశ్రమ డిమాండ్లు మరియు సవాళ్లను ఎదుర్కోవడానికి బాగా సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్‌లను ఉత్పత్తి చేస్తుందన్నారు.ఈ రెండు రోజుల పాటు ఈ వర్క్ షాప్ మీ అందరికి మంచి ఫలితాలను ఇచ్చిందని, ఆశిస్తున్నానని ఆయన అన్నారు.విద్య విధానం స్కూల్ స్థాయిలో నుండే చేయడం వలన విద్యా ర్థులలో మంచి ఫలితాలు సాధించ వచ్చునని,ఈ అవుట్ కంబేస్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం మిట్స్ యూనివర్సిటీ వరకే పరిమితంకాకుండాఅధ్యాపకులందరికి అందిచాలనే ఉద్దేశంతో వర్క్ షాప్ నిర్వహించామని ఆయనఅన్నారు.ఈ వర్క్ షాప్ కు వివిధ ప్రాంతాల నుండి పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు హాజరయ్యారని వారికి సర్టిఫికెట్స్ అందజేశారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**అంబేద్కర్ ఆశయ సాధనకు బిజెపి కృషి - పోతు గుంట రమేష్ నాయుడు**



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట లోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండల అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా.. ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అన్నారు వారి ఆశయ సాధన కోసం పనిచేస్తున్న పార్టీ బిజెపి అని ఎందుకంటే వారు పుట్టిన స్థలం వారు పెరిగిన స్థలం వారు మరణించిన స్థలం వారు చదువుకున్న స్థలం వాటి అన్నిటిని అభివృద్ధి పరిచి సామాన్యులకు సైతం వారిఆశయాలు గుర్తుచే విధంగా పంచరామాలుగా తీర్చి దిద్దిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వంకే దక్కుతుందని వారికి భారతరత్న బిరుదు ఇచ్చినది కూడా ఎన్డీఏ ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ప్రతి ఒక్కరు కూడా వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొగరాజు రమణయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు రమణ ఓబీసీ మోర్చా రాష్ట్రఅధికారప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ బిజెపి నాయకులు కొండయ్య రమణ శంకరయ్య ఎల్లయ్య సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే. శ్రీనివాస రెడ్డి దంపతులు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** ఊటుకూరు పంచాయతీ భువనగిరి పల్లి కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కే శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయ ధర్మకర్తలు,వేద పండితులు జస్టిస్ కె శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సమేతంగా పూర్ణకుంభమేలతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు, స్వామి వారి దర్శనం తర్వాత ఆలయ నిర్మాణం విశేషాలను వేద పండితులను అడిగి తెలుసుకున్నారు, స్వామి వారి దర్శనం తర్వాత స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, తదుపరి ఆలయం ధర్మకర్తలు ఆలయానికి సంబం ధించిన కొండ ప్రాంతాన్ని దేవుని పేరుపై కేటాయించి పరిరక్షించవలసిందిగా రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన నీ కోరారు. ఈ కార్యక్రమానానికి జిల్లా 3 వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఏస్ ప్రవీణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పి హనుమంత్‌నాయుడుసభ్యులుజడ్జినిఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి . యామిని, సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, సీనియర్ సివిల్ జడ్జి సి.టి.కేశవ, జూనియర్ సివిల్ జడ్జి శ్రీ పి.రాజన్ ఉదయ్ ప్రకాశ్, రాజంపేట తహశీల్దార్ పీర్ మున్ని, ఊటుకూరు వీఆర్వో శివరాజా, పట్టణ పోలీస్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కదం తొక్కిన విద్యార్థులు




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం ప్రకటించాలని శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కదంతొక్కారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాతబస్టాండ్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అని పెద్ద జై రాజంపేట జై జై రాజంపేట అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండ్ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడ్డారు. విద్యార్థులు మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం అయ్యేందుకు అన్ని వసతులు ఉన్నాయని, ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్ర సాధనా సమితి, జె ఏసి నాయకులు యల్లాటూరు శ్రీనివాసరాజు, అబ్బూరి ప్రభాకర్ నాయుడు,అబూబాకర్, చిట్వేలి రవికుమార్, అల్లం సుబ్రమణ్యం, , వర్షిబోయిన సుధాకర్ బాబు, నీలి ఈశ్వరయ్య, చల్లా సుధాకర్ బాబు, రాజశేఖర్ నాయక్,యూత్ నాయకులు హరీశ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కొనసాగించాలి

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీల హక్కుల కోసం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని ఎస్సీకార్పొరేషన్‌మాజీస్టేట్‌డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు అన్నారు. శనివారం ఉదయం పుల్లంపేట బస్టాండ్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడగలం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ.ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు విద్యా రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, ఈ ఎస్సీ బలహీనవర్గాలు మొత్తం అంబేద్కర్ ఆశయ సాధన కోసం హక్కుల కోసంనిత్యంపోరాటాలుచేయాలన్నారు.సమాజంలోనేటికీ దళితులపై మైనారిటీలపై బలహీన వర్గాల పై దాడులు ఆస్తి కబ్జా చేయడం అంటే కార్యక్రమాలను కొందరునేతలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మల్లికార్జునబాల కుమార్ సర్పంచ్ శ్రీనివాసులు దేవరాజ్ తదితర నాయకులు పాల్గొనిఅంబేద్కర్‌చిత్రపటానికిపూలమాలవేసిఘనంగానివాళులు అర్పించారు.



## ఒంటిమిట్ట పాదయాత్రలో అమర్నాథ్ రెడ్డివి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేటశాసనసభ్యులుఆకేపాటిఅమర్నాథ్ రెడ్డి11వ ఒంటిమిట్ట మహాపాద యాత్ర సందర్భంగా ఈరోజు ఉదయం నందలూరు వద్ద కలిసి శాలువాతో సత్కరించిపూలమాలవేసిపాదయాత్రలోపాల్గొన్న వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి, గునిశెట్టి రమేష్, విజయ్ కుమార్ రెడ్డి, పుల్లంపేట జడ్పిటిసి రాంనాదం,పుల్లంపేట మండల కన్వీనర్ ముస్టాక్, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు యూనియన్ స్టూడెంట్ ఫోర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు స్టూడెంట్ యూనియన్ ఫోర్స్ కే ఎస్ యు ఎఫ్ . ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట ను కేంద్రంగా చేయాలని నినాదంతో స్థానిక రైల్వేకోడూరులోని టోల్గేట్ దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ బహిరంగ ర్యాలీని చేయడం జరిగింది. ఈ బహిరంగ ర్యాలీకి అందుతూ మద్దతు తెలుపుతూ రైల్వే కోడూరు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన కోడూరు యూనియన్ స్టూడెంట్ ఫోర్స్ అధ్యక్షుడు బండారు మల్లికార్జున. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపాధ్యక్షులు హస్తి భరత్ కుమార్ రాజు మండల కన్వీనర్ శివారెడ్డి, సెక్రటరీ జెట్టి హరీష్ కుమార్, హేమంత్ కుమార్, శ్రీధర్, కిరణ్, సుబ్బరాయుడు, నవీన్ కుమార్, రెడ్డయ్య, వెంకటేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** ప్రాతఃస్మరణీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద గల ఆ మహనీయుని విగ్రహానికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, అన్నమయ్య జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వాకచర్ల సుబ్బారావు, మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ, సీనియర్ నాయకులు పండేటి శంకర్ రాజు,మండల ప్రధాన కార్యదర్శులు కుప్పాల కిరణ్, కాళప్పగారి రాము, ఉపాధ్యక్షులు పి వి రమణ, సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఆచారి,మండల కార్యదర్శి జి సుబ్రహ్మణ్యం, మహిళా నాయకురాలు కుప్పాల జ్యోతి, మరియు సీనియర్ నాయకులు బాబు ఆచారి,పెయ్యాల సుబ్రహ్మణ్యం,బత్తల సుబ్రహ్మణ్యం ,మైనారిటీ మోర్చా షేక్ జాబీర్,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదిత్యలో పవర్ బిఐ డేటా విజువలైజేషనుపై సెమినార్

– రిసోర్స్ పర్సన్గా విచ్చేసిన ఐబిఎం సాఫ్ట్వేర్ ఇంజనీర్ కె.భాను చంద్ర




**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్** : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం (ఎఐ అండ్ డిఎస్) ఆధ్వర్యంలో శని వారం"పవర్బిఐఉపయోగించి డేటా విజువలై జేషన్" అనే అంశంపై ఒక సెమినార్ను విజయ వంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆధునిక డేటా అనలిటిక్స్ సాధనాలపై విద్యార్థుల అవగా హనను పెంపొందించడం మరియు నేటి డేటా–ఆధారిత ప్రపంచంలో అవసరమైన పరిశ్రమ–సిద్ధంగా ఉన్న డేటా విజువలైజేషన్ నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల, ఎఐ అండ్ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.మహమ్మద్షఫీవంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా సాంకేతిక సామర్థ్యాలను పొందడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ప్రముఖులు తమ ప్రసంగాలలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో ప్రభావవంతమైన నిర్ణయం తీసుకోవడం మరియు విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందించడంలో పవర్బిఐ వంటి బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్ఫామ్ల పెరుగుతున్న ఔచిత్యాన్ని హైలైట్ చేశారు. ఈ సెమినార్లో బెంగళూరులోని ఐబిఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన కె.భాను చంద్ర రిసోర్స్ పర్సన్గా హాజరయ్యారు. డేటా దిగుమతి పద్ధతులు,డేటా మోడలింగ్, డాష్ బోర్డ్ సృష్టి,నివేదిక ఉత్పత్తి మరియు డేటా ఆధారిత అంతర్దృష్టులను ప్రదర్శించడానికి ఉత్తమ పద్ధతులు వంటి పవర్ బిఐ యొక్క ముఖ్యమైన భావనలను కవర్ చేసే సమగ్రమైన మరియు ఇంటరాక్టివ్ సెషన్ను ఆయన అందించారు. అతని నిజ–సమయ ప్రదర్శనలు మరియు ఆచరణాత్మక ఉదా హరణలు ముడి డేటాను అర్థవంతమైన విజు వలైజేషన్లుగా మార్చడానికి కార్పొరేట్ వాతా వరణాలలో పవర్ బిఐ ఎలా ఉపయోగించబ డుతుందో విద్యార్థులకు స్పష్టమైన అవగాహనను అందించాయి. విద్యార్థులు సెషన్లో చురుకుగా పాల్గొన్నారు. నిపుణులతో సంభాషించారు మరియు డేటా విశ్లేషణలలో పరిశ్రమ వర్క్ఫ్లోలు,సాధన కార్యాచరణలు మరియు సమస్య పరిష్కార విధానాలకు విలువైన బహిర్గతం పొందారు. ఈ సెమినార్ సీఎస్ఈ,ఎఐ అండ్ డిఎస్, మరియు సీఎస్ఈ (ఎఐ) ప్రోగ్రామ్ల బి.టెక్ మూడో సంవత్సరం విద్యార్థులకు చాలా ప్రయోజనకరంగా నిరూపించబడింది. వీరందరూ ఎంతో ఉత్సాహంతో హాజరయ్యారు. ఇది విద్యా భావనలు మరియు వాస్తవ–ప్రపంచ అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించే ఒక సుసంపన్నమైన అభ్యాస వేదికగా పనిచేసింది. విద్యార్థులు డేటా సైన్స్,బిజినెస్ అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో కొత్త కెరీర్ మార్గాలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుంది. అధునాతన సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడానికి మరియు పరిశ్రమ సహకారాల ద్వారా విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ఎఐ అండ్ డిఎస్ విభాగం నిరంతరం ఇటువంటి జ్ఞానాన్ని పెంచే కార్యక్ర మాలను నిర్వహించడానికి కృషి చేస్తుంది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అనుభవపూర్వక అభ్యాసాన్ని పెంపొందించడంలో ప్రపంచ ఐటీ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబి స్తుంది. అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థి సమన్వయకర్తలు ఈవెంట్ సజావుగా అమలుకు గణనీయంగా దోహదపడ్డారు, సెషన్ అంతటా చురుకైన నిశ్చితార్థం మరియు అర్థవం తమైన జ్ఞాన బదిలీని నిర్ధారించారు. నిర్వహణ, రిసోర్స్ పర్సన్,అధ్యాపకులు విద్యార్థుల సహకారం మరియు భాగస్వామ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సెమినార్ ముగిసింది. ఈ కార్యక్రమం హాజరైన వారందరికీచిరస్మరణీయమైన ప్రభావవంతమైన అభ్యాస అనుభవంగా గుర్తించబడింది.

## రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రిలే నిరాహార దీక్ష

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ నిరసనగా శనివారం రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత భవిష్యత్తు కోసం తప్పనిసరిగా రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. రాజంపేటలోజిల్లా కేంద్రానికి కావాల్సిన తాగు, సాగునీరు పుష్కలంగా ఉందని అన్నారు. అధికారులు ప్రజలు రావడానికి వీలుగా రైలు, రోడ్డు, విమానాశ్రయం చాలా దగ్గర లో ఉన్నాయని తెలిపారు. కావున అన్ని అంగులు ఉన్న రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని తెలిపారు.




## మాలేపాడులో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

– విద్యాభివృద్ధి,మౌలిక సదుపాల కల్పనపై చర్చ

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మదనపల్లె గ్రామీణ మండలం,మాలేపాడు ఎంపీయుపీ పాఠ శాలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమావేశం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల విద్యాభివృద్ధితోపాటు,మౌలిక సదుపాయాలు కల్పనపై చర్చ జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను ప్రస్తావిం చారు. పాఠశాలలో సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లా డుతూ మా పిల్లలు,ముఖ్యంగా అమ్మాయిలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలను సమర్థిస్తూ విద్యార్థుల ఆరోగ్యం ,భద్రత కోసం మరుగుదొడ్ల నిర్మాణం అత్యవసర మని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ



అధికారులు వెంటనే స్పందించి,చర్యలు తీసుకొని పాఠశాలలోశుచీకరణసదుపాయాలను మెరుగుపర చాలని కోరారు. కూటమి నాయకులు ఈ విషయంపై స్పందించి ఈ పనులు వేగవంతమ య్యేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సీ చైర్మెన్ జి.భార్గవి,వైస్ చైర్మెన్ పుర్రా ప్రసాద్,పాఠశాల ఉపాధ్యా యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :**
రైల్వేకోడూరు:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధినియోజకవర్గఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సినియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,స్టేట్ వైస్సార్సీపీ ముస్లిం మైనారిటీ సినియర్ నాయకులు ముజీబ్, మస్తాన్, స్టేట్ ఎక్సక్యూటివ్ మెంబెర్ నందా బాల,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, యాదవ్ సంగమ్ అధ్యక్షుడు కొరెడ్డి సిద్దయ్య,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఇనమాల మహేష్,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,సర్పంచ్ శైలజ, నియో జకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు దుర్గయ్య, ఎంపీటీసీలు గని (రాజా), పుష్పలత, ఏడిక మహేష్, రౌఫ్, బండారుమల్లికార్జున, ఆంజ నేయులు ,రాజగోపాల్, దమ్ము రఘు తుమ్మల సురేష్, డీవీ రమణ,కోప్పల శంకరయ్య,సిద్దయ్య, నగిరిపాటిమహేష్, రాజారావ్, పండుగొల మని, నారాయణమ్మ, బుజ్జి,గునిశెట్టి రమేష్, కరీముల్లా, ఫరూక్,లక్కిరెడ్డిరాజారెడ్డి,రమణ,సుబ్బా రాయుడు, ఇనమాల చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



## మసీదు నిధులు కాజేసిన మాజీ ఎంపీటీసీ సస్పెండ్

**గాలివీడు,మేజర్ న్యూస్ :** తూముకుంట పంచాయతీ కస్బాలో ఉన్న మజీద్ నిధులను కాజేసిన తూముకుంట మాజీ ఎంపిటిసి టిడిపి నాయకుడు ఎం పాపా సాహెబ్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి మన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు అభివృద్ధి కోసం వక్ఫ్బోర్డు నుంచి విడుదలైన 12 లక్షల రూపాయలను మరియు దాతల నుంచి వసూలు చేసిన మరికొంత డబ్బులు ను తన సొంత నికి వాడుకున్నాడనీ గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాను గ్రామానికి వెళ్లి విచారించాన ని తెలిపారు. తన విచారణలో కూడా మసీదుకు సంబంధించి డబ్బులను వాడుకున్నట్లు తేలిందని అతనికి ఎప్పటికీ రెండుసార్లు హెచ్చరించినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రజలకు పార్టీకి పెద్ద పేరు తీసుకు వస్తున్న విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళామని వారి ఆదేశానుసారం ఈరోజు అతనిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీని అడ్డు పెట్టుకొని ఎవరైనా వసూళ్ల కు పాల్పడి



ప్రజలకు అన్యాయం చేసినట్లయితే అలాంటి వారిని ఉపేచించబొమనీ హెచ్చరించారు. రసీదు విధులను దీర్ఘం చేసిన పాపా సబ్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతున్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచులుమహమ్మద్ రియాజ్, శ్రీనివాస రాజు, భద్రత నాయుడు, మాజీ వక్ఫ్బర్డ్ నెంబర్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవ, కృషి, పట్టుదలను సేవలను కొనియాడారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ, ఆయనఆలోచనలుఈ తరం యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజం లోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పూల మాలలు తో ఘనంగా నివాళులు అర్పించారు.



## ఒంటిమిట్టకు ఆకేపాటి అమరనాథరెడ్డి మహా పాదయాత్ర

– మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి శనివారం ఒంటిమిట్ట మహా పాదయాత్రను స్వగ్రామంలోని ఆకేపాడు నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పాల్గొన్నారు. నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ఆకేపాటి అమరనాథ్ రెడ్డిని దుశ్శాలువతో సన్మానించి పూలమాలలు వేశారు. మదనపల్లె నుంచి వెళ్ళిన వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో నిసార్ అహమ్మద్ పాదయాత్రలో కొంత దూరం వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ప్రతి ఏడాది తిరుమల మహా పాదయాత్రను స్వగ్రామంలోని ఆకేపాడు నుంచి చేపట్టి,వేలాది మంది భక్తులతో కలసి వెళ్లేవారని,ఈ మహా పాదయాత్ర అన్నమయ్యకాలిబాటఅభివృద్ధికితిరుమల – తిరుపతి దేవస్థానం వరకు చేపట్టేవారని వెల్ల డించారు. అయితేఈ ఏడాది అన్నమయ్య కాలిబాట నుంచి పాదయాత్రకు టిటిడి వారు, అటవీ శాఖ వారు అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆకేపాడు నుండి ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంవరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు. రెట్టింపుఉత్సాహంతోఅమరనాథరెడ్డిభారీ భక్తసమూహంమధ్యపాదయాత్రను ప్రారంభించని తెలిపారు.

## చైతన్య సంస్థలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవతా నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు శనివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ఓటమి వెనుక గెలుపు ఉంటుంది,దుఃఖం వెనుక సంతోషం ఉంటుంది,కష్టంవెనుకసుఖం ఉంటుంది అనడానికి నిలువెత్తు నిదర్శనం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ గారి జీవితమన్నారు.చిన్నతనం నుండి ఎన్నో అవమానాలకు వెనుకబాటు తనానికి అస్పృశ్యతకు లోనైన ఆయన తన జాతికి స్ఫూర్తి శిఖరంగా ఉండాలని ఉన్నత చదువులను వివిధ దేశాలలో అభ్యసించి సమానత్వం కోసం,హక్కుల కోసం పోరాడుతూ భారతదేశానికి అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఆయన అందించిన ఈ రాజ్యాంగ ప్రతి ఫలాలను ఉపయోగించుకొని ఉత్తమ పౌరులుగా సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలి అని పిల్లలందరి దగ్గర ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మొట్టమొదటి భారత న్యాయశాఖ మంత్రిగా వ్యవహరించిన అంబేద్కర్ తన పేరు మీద తన గురువుగారుపేరు వచ్చేలాగా భీమ్ రావు అంబేద్కర్ తన పేరును మార్చుకున్న విధానం నేటితరం పిల్లలకు గురువు పట్ల కలిగిన భక్తి భావనకు అంబేద్కర్ జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమంలోని సిబ్బంది,వృద్దులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం

– 6వ వార్డు కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని 6వ వార్డు కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు పేర్కొన్నారు.శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పుంస్కరించుకొని గొల్లపల్లి సర్కిల్ నందుగల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా రాజ్యాంగ రూప కల్పనలో అంబేద్కర్‌క్రియాశీలకుపాత్రపోషించారనికొనియాడారు.అపర మేధావి,అణగారినవర్గాల అభ్యున్నతికి అవిరాళ కృషి చేసిన మహనీయుడని కొనియా డారు.అతిపెద్ద రాజ్యాంగాన్నిభారతదేశానికిఅందించినఅంబేద్కర్ చిరస్మరణీయుడని ప్రశం సించారు. నేటితరంయువత అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఓ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఈశ్వర్‌నాయక్, చరణ్,రామ్మూర్తి,మనో హర్, రెడ్డెప్ప, మహబూబ్‌బాషా,చెన్నకృష్ణ,రమేష్,రామకృష్ణ,నాగమణి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబటి రాధాకృష్ణ, నగరి పాటి చంగయ్య, గడ్డం శ్రీనివాసులు, మనీ, మహేష్, సుబ్బరాయుడు, ధనుష్, శేఖర్, చిన్న, ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో సత్కరించి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సృష్టికర్త ఆయన దేశానికి రాజ్యాంగం రచించి మహానుభావుడు ఆయన సూర్యుడు చంద్రుడు ఉన్నంతవరకు ఏ వ్యక్తి మర్చిపోలేని మరిచిపోని రాజ్యాంగం సృష్టించిన గొప్ప మేధావి ఆయన వర్ధంతి మేము జరుపుకోవటం మాకు దేవుడిచ్చిన వరమని తెలిపారు.

## బుడిగుంటపల్లి చెరువుకి జలహారతి : ప్రత్యేక పూజలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని బుడిగుంట పల్లి గ్రామ సమీపంలో చెరువు పూర్తిస్థాయిలో నిండి నీరు ప్రవహిస్తున్న తరుణంలో చెరువుకు జలహారతులు ఇచ్చిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాలతో చెరువు నిండడంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి మండలంలోను చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలుఅభిమానులు తదితరులు ఈ జల హారతి పాల్గొన్నారు.

# పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది



- శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికే కౌశల్ పరీక్షలు
- కౌశల్ జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం సందర్భంగా డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి

**రాయచోటి,మేజర్‌న్యూస్** : విద్యార్థులు ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో శనివారం ఉదయం కౌశల్ జిల్లాస్థాయి విజేతల బహుమతుల ప్రధానం కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ మధుమతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికి కౌశల్ సైన్స్ టాలెంట్ పరీక్షలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెంపొందినప్పుడే శాస్త్రీయ దృక్పథం అలవడుతుందన్నారు. ఈ సందర్భంగా కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ మధుమతి మాట్లాడుతూ 8,9,10 తరగతుల విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, రీల్స్ తయారీ అను అంశాలపై పాఠశాల స్థాయి, జిల్లాస్థాయి ఆన్లైన్ పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1350 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 6 మంది ప్రథమ బహుమతికి, 6 మంది ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విజేతలకు మొదటి బహుమతికి రూ.1500 నగదును, ద్వితీయ బహుమతికి రూ. 1000 నగదుతో పాటు మేమెంటో, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సైరాబాను, జిల్లా సైన్స్ అధికారి మాట్ల ఓబుల్ రెడ్డి, జిసిడిఓ సుమతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు హరిబాబు, కౌశల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, గైడ్ టీచర్లు ఆంజనేయులు, నిర్మల, రెడ్డయ్య, శాంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.
విజేతలు వీరే:క్విజ్ ప్రథమ బహుమతి: 1. కే గౌరీ ప్రియ – గట్టు 2. జి ముని చందు – బాలికల సంక్షేమ పాఠశాల పీలేరు 3. నాగూరు సుష్మ తాజ్ హ మాసాపేట క్విజ్ ద్వితీయ బహుమతి : 1. ఎం గోపిక–బోయినపల్లి 2. సౌమ్య – రాజంపేట 3.అల్మాస్ –కురబలకోట పోస్టర్–1 ప్రథమ బహుమతి: రెడ్డిప్రసన్న– రెడ్డివారి పల్లి/పీవీ, ద్వితీయ బహుమతి కుర్రపోతుల వెన్నెల – బీపీ రాచపల్లి పోస్టర్ 2 ప్రథమ బహుమతి పి ప్రసన్న – బాలికల సంక్షేమపాఠశాలపీలేరు,ద్వితీయ బహు మతి ఆవులకుంటహర్షిత –బీపీరాచపల్లి రీల్స్ ప్రథమ బహుమతిటిభవ్యశ్రీ – బాలికల సంక్షేమ పాఠశాల కలికిరి,ద్వితీయ బహుమతి వీ నికిత – రాయచోటి

# మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి
- కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనాలు పరిశీలన
- హాజరైన కలెక్టర్,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లా ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.శనివారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలసి కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లి బీటీ కళాశాల,జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల,రెవిన్యూ భవనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో కొత్త కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయం,రెవెన్యూ కార్యాలయం,ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఈ నెలాఖరులోపు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మదనపల్లి జిల్లా విషయమై ఈనెల 28 నాటికి అభ్యంతరాలు పూర్తవుతాయని,జనవరి 1 నుంచి మదనపల్లి జిల్లా కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆలోపు ప్రభుత్వ కార్యక్రమాలకు అవసరమయ్యే భవనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,ఎన్నికల డిటీ రాఘవ,ఆర్ఐ బాలసుబ్రమణ్యం,సర్వేయర్ సుబ్రహ్మణ్యం,రెవిన్యూ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దివ్యాంగుల కు రాజకీయంగా రిజర్వేషన్ కల్పించాలి



రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి

**రామాపురం ,మేజర్‌న్యూస్ :** దేశంలోని దివ్యాంగులకు రాజకీయ పదవుల్లో రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి కోరారు రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో శనివారం జరిగిన ప్రపంచ దివ్యాంగుల 66 సంవత్సరాల సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రంగారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సర్టిఫికెట్లలో చాలావరకు నకిలీలు ఉన్నాయని డాక్టర్లు ఇష్టారాజ్యంగా అనర్హులకు కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో ఇచ్చిన దివ్యాంగుల సర్టిఫికెట్లను కూటమిప్రభుత్వంతిరిగిపరిశీలించడానికి నోటీసులు పంపడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో ఇచ్చిన డాక్టర్ల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా దివ్యాంగులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. సమావేశంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని రాజకీయాల్లో కూడా దివ్యాం గులు రాణించాలని దివ్యాంగులకు రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు సంఘంలో దివ్యాంగుల పట్ల చిన్న చూపు చూడడం తగద న్నారు సమావేశంలోరోటరీక్లబ్ వ్యవస్థాపకులు కృష్ణరాయల్ మాట్లాడుతూ దివ్యాంగులకు తాము ఎంతో తోడ్పాటు అందిస్తామని తెలిపారు సిపిఐ జిల్లా కార్యదర్శిమహేష్‌నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో దివ్యాంగులకు ప్రత్యేక భవనం కోసం అధికారపార్టీనాయకులుఅధికారులు కృషి చేయా లన్నారు. సమావేశంలో పలువురు ప్రసంగించారు సమావేశానికిజిల్లాలోనిపలు ప్రాంతాల నుంచి దివ్యాంగుల హాజరయ్యారు సమావేశం అనంతరం దివ్యాంగులందరికీదాతలుదుప్పట్లుపంపిణీ చేశారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లో శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.భారత రాజ్యాంగ సృష్టికర్త మాదిగజాతి పితామహుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు గంగాధర్ కితాబు నిచ్చారు. అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి దేశానికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ అమర్ రహే హ నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పోర్డు కార్యాలయంలో ఆర్ఎంపీ డాక్టర్ మున్నా , నరసింహులు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏపీఓ అంజనప్ప, మాజీ జడ్పిటిసి రామచంద్ర, తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటామల్లికార్జున, వెంకటప్ప, బొజ్జప్ప, గోపి దిన్నె మల్లికార్జున, హరిబాబు, పకీరప్ప, రమణప్ప, గోవిందు, వెంకటరమణ, నరసింహులు, భాష, పుల్లప్ప బడుగు బలహీన వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి ప్రకృతి సహకారం

చెరువులు జలకళ ఆనందదాయకం – పోలి చెరువు వద్ద జలహారతి ఇచ్చిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :**
కూటమి ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుందని, ప్రతి చెరువు జలకలతో కళకళలాడడం చాలాఆనందంగా ఉందని,నియోజకవర్గం వ్యాప్తంగా రైతులంతా సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు.శనివారం రాజంపేట పట్టణ సమీపాన ఉన్న పోలి చెరువు ఇటీవల తుఫాన్ ప్రభావంతో నిండిన చెరువును పరిశీలించి అనంతరం నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయడు ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు జలహారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలను, రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపి తద్వారా పంట పొలాలకు నీటిని అందిస్తామని, చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మదు,ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,నీటి సంఘం మాజీ చైర్మన్ కొవ్వూరు సుబ్బయ్య నాయుడు, వైస్‌చైర్మన్‌పసుపులేటి పెంచలయ్య, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులుమేడికొండరవికుమార్ నాయుడు పట్టణ అధ్యక్షులుదగ్గుపాటిసుబ్రహ్మణ్యంనాయుడు, మండలక్లస్టర్‌ఇంచార్జ్‌దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు, కో– క్లస్టర్ కామినేని సతీష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, నాగినేని దివాకర్, దాసరి కళాధర్, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, కోవూరు మల్లికార్జున నాయుడు, నాగినేని నవీన్,నాగినేని సుధీర్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రామ్నగర్ నరసింహ,సన్నపనేని రమేష్, మేడికొండు వెంకటేశ్వర్లు,కోవూరు మహేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 11వ మహా పాదయాత్రలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వైసిపి అధ్యక్షులు, రాజంపేట నియోజకవర్గం శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 11వ ఒంటిమిట్ట కోదండ రామస్వామి మహా పాదయాత్ర సందర్భంగా డిఆర్యుసిసి సభ్యులు, వైసిపి రాయలసీమ జోనల్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి పాల్గొని అమర్నాథ్ రెడ్డికి పూలమాలవేసి సత్కరించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఆలాహారం ముగించుకొని చొప్పవారిపల్లి క్రాస్ రోడ్ వద్దకు చేరుకున్న అనంతరం అతిరథ మహారథులతో కలిసి స్వాగత సుమాంజలి పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గొబ్బూరు వారి పల్లి ప్రతాప్, పాముూరు దీపక్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# మరువదు నీ చరిత విశ్వం ఉన్నంతవరకు ఓ విజ్ఞాన శేఖరుడా



**పీలేరు మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వవర్ధంతి సందర్భంగా పీలేరు పట్టణంలో ఉన్న అంబేద్కర్‌విగ్రహానికిసిపిఐ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ విశ్వం ఉన్నంతవరకు ఈ మహనీయుని చరితను మరువదని ఆయన అన్నారు ఎందుకంటే ఆయన అస్పృశ్యులు, దళితుల సామాజిక అణగారిన నుంచి పునరుద్ధరించి, భారత రాజ్యాంగ శిల్పిగా, సామాజిక సంస్కర్తగా మారారన్నారు . ఆయన జీవితం అసమానతలు, కుల వివక్షలతో పోరాడి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలను స్థాపించడానికి ప్రతీక అని. అంబేద్కర్ పునరుత్థాన గుర్తులుఅస్పృశ్యునిగా పుట్టి, ఆక్స్‌ఫర్డ్, కొలంబియా విశ్వవిద్యాలయాల్లో డాక్టరేట్‌లు పొంది, మొదటి భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తగా మారారు దానితోపాటు మహాద్ చెరువు సత్యాగ్రహం (1927) ద్వారా దళితులకు నీటి హక్కు చాటి, సామాజిక పునరుద్ధరణకు మార్గం సుగమం చేశారు .హిందూ మతం వదిలి బౌద్ధ మతానికి మారి, లక్షలాది మందిని అణగారిన నుంచి విముక్తి దళితుల గుండెల్లో దేవుడే గెలిచాడు.రాజ్యాంగ శక్తిభారత రాజ్యాంగ రూపకర్తగాఅధ్యక్షత వహించి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు, సామాజిక న్యాయం నిర్ధారించారు హిందూ కోడ్ బిల్‌కు పోరాడి, మహిళల హక్కులు,



సామాజిక సంస్కరణలకు ఆధారం వేశారు ఆయన కృషి దళిత ఉద్యమాలకు ఆయువు, భారత సమాజ పునర్జననానికి మూలం అలాంటి కారణజన్ముని చరితవిశ్వం మరవదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐనియోజకవర్గసహాయ కార్యదర్శి పివి రమణ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు తపాయి బేబీ, ఏఐటియుసి నాయకులు దాము, మురళి, రమణ, మోహన్ , పావని తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు ఘన నివాళులు



**కలికిరి మేజర్ న్యూస్ :** అంబేద్కర్ వర్ధంతి సందఠరేగా మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి హరి, మాల మహానాడు నాయకులు యేసు రాజు ఆధ్వర్యంలోభారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స ృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ప్రతి సంవత్సరము దళితులందరూ ఏకమై అంబేద్కర్ వర్ధంతిని ఒక పండుగ లా జరుపుకోవాలని రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి హరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి రమణ, కలికిరి మండల అధ్యక్షుడు సతీష్, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు గీతాంజలి, సి సహదేవయ్య, గిరి, హరి, ఎం సహదేవయ్య, సురేష్, జవహర్, అంకయ్య, విశ్వనాథ, శ్రీను, మనీ, రత్నమ్మ, చంద్ర, టీచర్ పాలేటి, సందీప్, గుంటయ్య, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు

# న్యూమోనియా వ్యాధి పై తల్లులకు అవగాహన

## –డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ

**కలికిరి మేజర్ న్యూస్:** న్యూమోనియా వ్యాధి (ఊపిరితితులలో నెమ్ము ) పై తల్లులకు అవగాహన అవసరం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని కలికిరి 1 లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం లో భాగంగా తల్లులకు న్యూమోనియా వ్యాధి పై అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో జరుగుచున్న మరణాలకు ప్రధాన కారణం న్యూమోనియా అని ఈ వ్యాధి గురించి సమాజంలోని తల్లులందరికి అవగాహణ కల్పించడానికి ప్రభుత్వం నవంబర్ 17 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సాన్స్ (న్యూమోనియాను విజయవంతంగా తటస్థికరించడానికి సామాజిక అవగాహన మరియు చర్య )అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ఈ సాన్స్ కార్యక్రమం 2019 సంవత్సరమునుండి నిర్వహించడం జరుగుచున్నదని న్యూమోనియా అనగా ఊపిరితిత్తులలో వచ్చే ఇన్ఫెక్షన్‌అని దీనివల్ల గాలి చుట్లు వాపు కలిగి అందులో ద్రవం చేరడం జరుగుతుందని, ఇది ఒకటి లేక రెండు ఊపిరితిత్తులలో జరగవచ్చునని, చిన్న పిల్లలలో న్యూమోనియా ప్రమాదకరం ప్రాణాపాయం కలిగించవచ్చు కానీ సమాయానికి సరైన చికిత్స చేస్తే ప్రాణాన్ని కాపాడుకోవచ్చు నని న్యూమోనియా లక్షణాలు జ్వరం, అతివేగంగా శ్వాస తీసుకోవడం, లేదా ఊపిరి ఆడటం లో ఇబ్బంది, ఆకలి లేక పోవడం, ఫిట్స్ కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకుని రావాలని, న్యూమోనియా ఉన్న పిల్లలకు ముందస్తు మొతాదు వ్యాక్సిన్ తీసుకోవాలని, అమాక్సిలిన్‌తో చికిత్స మరియు ఆక్సిజన్ అందిస్తారని, న్యూమోనియాను న్యూమోనియా లేదు, న్యూమోనియా, తీవ్రమైన న్యూమోనియాఅనుమూడు రకాలుగా విభజించవచ్చు నని, పిల్లలలో న్యూమోనియా రావడానికి ప్రమాద కారకాలు తల్లిపాలు సరిగ్గా పట్టించక పోవడం, చేతుల శుభ్రత పాటించక పోవడం,



తక్కువ బరువు తో జన్మించడం, వాయు కాలుష్యం, పోషకాహర లోపం, ఎక్కువ చలి గాలికి తిరగడం వలన వస్తుందని, బిడ్డ పుట్టినప్పటి నుండి తొలి ఆరు నెలలు తల్లిపాలు పట్టించడం, ఆరు నెలల అనంతరం అనుబంధ పౌష్టికాహారం ఇవ్వడం, షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం, ఇంటి లోపలకాలుష్యంతగ్గించుకోవడం చల్లటి పానీయాలు, ఐస్క్రీమ్ వంటివి ఇవ్వరాదని, చల్లగాలికి పిల్లలను ఆరు బయట తిప్పరాదని, సకాలంలో వైద్య సహాయం అందించాలని కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం ఏ. ఎన్. ఎమ్. మాదవి, ఉష, అంగన్వాడీ టీచర్స్ ప్రసన్న, సూర్యకల, ఖాదర్ బి, ఆశాకార్యకర్తలు జ్యోతి, నాగవేణి, లక్ష్మి దేవి, అంగన్వాడీ ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

# అంగళ్ళు రుద్ర వైన్ షాప్‌లో చోరీ

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్ళు లోని రుద్ర వైన్ షాపులో చోరీ జరినట్లు దుకాణ యజమాని రుద్ర బాలకృష్ణ ముడివేడు పోలీసులకు లిఖిత పూర్వక పిర్యాదు ఇచ్చారు.శుక్రవారం రాత్రి ఈ చోరీ జరిగినట్లు తన ఫిర్యాదు లో పేర్కొన్నారు.శనివారం ఉదయందుకాణంతెరిచే సమయానికి ఈ చోరీ జరిగినఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు.ఈ చోరీలోదుకాణంనందు ఉన్నరూ. 45000/–నగదు,6ఫుల్‌బాటిల్స్‌చోరీఐనట్లుఆయనఫిర్యాదులో పేర్కొన్నారు.






# చిట్వేలి ఎస్సైగా ఎస్ వినోద్ కుమార్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల ఎస్సైగా బాధ్యతలుశనివారం,చేపట్టిన ఎస్ వినోద్ కుమార్, ఈయన కడప జిల్లా దువ్వూరు పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై చిట్వేలికివచ్చారు. గతంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేటలో ఎస్సైగా రెండు సంవత్సరాలు విధులు నిర్వహిం చారు. అసాంఘిక కార్యకలాపాలపై గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా అటువంటి అంశాలపై ఆయన గట్టి చర్యలు సూటిగా తీసు కుంటారన్నది సమాచారం. విధులు నిర్వహణలో ఎక్కడ కాని రాజీకాదుప్రజలతోకూడా ఆయన ఫ్రెండ్లీపోలీస్‌గా ఉండేందుకుమక్కువచూపుతా డన్నట్లు సమాచారం.అన్నమయ్యజిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు చిట్వేలి లోబాధ్యతలుతీసుకున్నట్లుపోలీసులు వెల్లడించారు



# బదిలీపై వెళ్లిన రామాపురం ఎస్ఐ

**రామాపురం, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలో ఎస్ఐగా పనిచేస్తున్నటువంటి వెంకట సుధాకర్ రెడ్డి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న ఎస్ఐ ని సన్మానిస్తున్న లక్కిరెడ్డిపల్లిమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డిటిడిపి నాయకులు ఆగ్రో వెంకట్ రామి రెడ్డి శివారెడ్డిమండలబిజెపినాయకులుసుబ్బరాయుడుఇతర నాయకులుపాల్గొన్నారు.



# పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

## శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికే కౌశల్ పరీక్షలు - కౌశల్ జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలోశనివారం ఉదయం కౌశల్ జిల్లాస్థాయి విజేతల బహుమతుల ప్రధానం కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ మధుమతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లోశాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికి కౌశల్ సైన్స్ టాలెంట్ పరీక్షలు దోహదపడ తాయన్నారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెంపొందినప్పుడేశాస్త్రీయదృక్పథం అలవడుతుందన్నారు.ఈ సందర్భంగా కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ మధుమతి మాట్లాడుతూ 8,9,10 తరగతుల విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, రీల్స్ తయారీ అను అంశాలపై పాఠశాల స్థాయి, జిల్లాస్థాయి ఆన్లైన్ పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1350 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 6 మంది ప్రథమ బహుమతికి, 6 మంది ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారన్నారు.ఈ సందర్భంగా విజేతలకు మొదటి బహుమతికి రూ.1500 నగదును, ద్వితీయ బహుమతికి రూ. 1000 నగదుతో పాటు మేమెంటో, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సైరాబాను, జిల్లా సైన్స్ అధికారి మాట్ల ఓబుల్ రెడ్డి, జి సి డి ఓ సుమతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు హరిబాబు, కౌశల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, గైడ్ టీచర్లు ఆంజనేయులు, నిర్మల, రెడ్డయ్య, శాంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టజేఏసీ రిలే నిరాహార దీక్షలు



## రాయచోటి వద్దు కడప ముద్దు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** శనివారం నాడు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వెనుక జేఏసీ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఒంటిమిట్టను కడప జిల్లా నుంచి తొలగించి అన్నమయ్య జిల్లాలో కలపడం మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఈ దీక్షలో మొదటి రోజుచెరువుసంఘంఅధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి చెరువు సంఘం ఉపాధ్యక్షుడు కట్ట యాదయ్య. పెన్న పేరూరు సర్పంచ్ లక్ష్మీనరసయ్య. సామ్రాట్ సుబ్బారెడ్డి. పెన్న పేరూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కదిరి చంద్రపాల్. సాంబయ్య రిలే నిరాహార దీక్షలో మొదటి రోజున పాల్గొన్నారు. వీరికి పూలమాలలతో తెలుగుదేశం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి. మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య. మాజీ తెలు గుదేశంపార్టీప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్. ఎస్ వి రమణ. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లాయర్ రాందాస్ వీరికి పూలమాలలు వేసి సాదరంగా స్టేజి మీదకి ఆహ్వానించారు. కడప జిల్లాలో కొన సాగుతున్న ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటికి మార్చడం సబబు కాదని ఒంటిమిట్టను యధావిధిగా కడపలో ఉంచాలని లేదంటే రాజంపేట ను జిల్లాగా ప్రకటి ంచిన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాయచోటి వద్దు కడప ముద్దు అంటూ నినాదంతో ఒంటిమిట్ట మండలంలో మారుమోగిపోయింది రైతులకు వృద్ధులకు వికలాంగులకు మహిళలకు ప్రభుత్వ ఉద్యోగులకు ఏదైనా పని పడితే ఒంటిమిట్ట నుండి రాయచోటికి వెళ్లడం కష్టత రంగా మారుతుందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ఇక్కడ ఉండడం మరిచి ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమానించడమేనని మా ప్రాంతానికి ఎటువంటి సదుపాయాలు లేకుండా ఎంతో దూరం ఉన్నా రాయచోటికి ఇవ్వడం సమంజసం కాదన్నారు ప్రజలకు దగ్గరగా ఉండి అన్నమయ్య జిల్లాలోనే కలపాలనుకుంటే రాజంపేట ను జిల్లాగా మార్చాలని కోదండ రామయ్య సాక్షిగా న్యాయం జరిగే వరకూ రేలే నిరాహార దీక్షలో కాక అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు కూడా వెనకాడబోమని అన్నారు. ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటికి మార్చడం ప్రజలు ప్రజా నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అలాగే కొనసాగితే పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశాలుకూడా ఎక్కువగా ఉన్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒంటిమిట్ట ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా ఒంటిమిట్ట మండలాన్నియధావిధిగా కడపలోనే కొనసాగిం చాలనిఉద్యమకారులుతెలిపారు. ఈ కార్యక్రమం లో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. బిజెపి మండల అధ్యక్షుడు. భాను ప్రకాష్ రాజు. అడ్వకేట్ రామదాసు. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ. తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. తెలుగుదేశం పార్టీ మండల కో కన్వీనర్ కట్ట సుబ్బరాయుడు. గజ్జల శ్రీని వాసులురెడ్డి. మామిళ్ళ కృష్ణయ్య. హరి. మామిళ్ల ఈశ్వరయ్య. క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మగుంట ఈశ్వరయ్య. రఘురాం రెడ్డి. రోశయ్య. మోదుగల పెంచలయ్య. ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కత్తి అయ్యవారయ్య. భాస్కర్ రెడ్డి. శెట్టిపల్లి నరసింహులు. బాల మునయ్య. గోశాల నరసింహులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులకు రైతులు సన్నద్ధం కావాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** రైతులలో వాతా వరణ మార్పులు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధి స్థిరత్వాన్ని పెంపొందించడమే ఏడి ఏపీ టి ఆర్ 4ఆర్ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు. శనివారం అడాప్ట్ 4ఆర్ ప్రాజెక్ట్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ నరసింహారెడ్డి మరియు అన్నమయ్య జిల్లా ట్రైనీ అసోసియేట్ చందన యశోద తో కలిసి మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా షఫీ నాయక్ మాట్లాడుతూ అడాప్ట్ ఫోర్ ఆర్ ప్రాజెక్టు కిందలక్కిరెడ్డిపల్లిచిన్నమండెం20గ్రామ పంచా యతీలను ఎంపిక చేశారని ఈ గ్రామ పంచాయతీ లను స్థానిక వనరులు కమ్యూనిటీ ఆధారిత భాగ స్వామ్యంప్రణాళికలురూపొందిస్తారని వాతావరణం మార్పులు కనుగుణగా రైతులను హెచ్చరిక వ్యవస్థలు ద్వారా సన్నద్ధం చేయడం రైతులకు స్థిరమైన పద్ధతులు అందించి వాతావరణ సవాళ్లు అనుగుణంగా అధిక దిగుబడి వచ్చే మార్గాలను ద్వారా రైతులను బలోపేతం చేయడం జరుగు తుందనిఅన్నారు అనంతరం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ ప్రాంతాన్ని అడాప్ట్ ఫోర్ ఆర్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్నరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రాజశేఖర్ రైతు సాధికారత సిబ్బంది చంద్రమోహన్ రెడ్డి గంగిరెడ్డి రాజేష్ నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, వీహెచ్పీఎస్ నాయకులు శని వారం రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీ నవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతినితంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకల చెరువు,తంబళ్లపల్లె,పిటీఎం,బి కొత్తకోట పెద్దమం డెం, కురబలకోట మండలాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా తంబళ్లపల్లె నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ఆర్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగలు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత విద్యాభ్యాసం అభ్యసించి, రాజ్యాంగ నిర్మాతగా పేరు పొంది, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు క ృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజక వర్గం గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ టీచర్ ఆదినారా యణ,తంబళ్లపల్లి మండల ఇన్చార్జి వేట మల్లికార్జున, అధ్యక్షులు గంగాద్రి, పిటిఎం మండలం సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి గూటం ఈశ్వరప్ప, జిల్లా నాయకులు గొందిపల్లె వెంకటప్ప, అధ్యక్షులు మబ్బు రామచంద్ర, ములకలచెరువు మండల అధ్యక్షులు మల్లికార్జున, గౌరవాధ్యక్షులు తుడుం శ్రీరాములు, ఆంజనేయులు, రవి, కురబలకోట ఎంఆర్పీఎస్ నాయకులు తెట్టు కుమార్, డేగాని కుమార్, బి కొత్తకోట మండల ఎంఆర్పీఎస్ ఇన్చార్జ్ చౌడప్ప, సీనియర్ నాయకులు భవాని వెంకటేష్, మండల అధ్యక్షుడు రఘు, పెద్దమండెం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకురాలు జయమ్మ జయమ్మ రాములమ్మ, రాములమ్మ నాయకులు అంజి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**పీలేరు, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, పీలేరు మండలంలో 69వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాదిగ దల పోరాట సమితి ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి పురుషోత్తం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ తిరు పతి జిల్లా అధ్యక్షులు గురుశంకర్ మరియు ముఖ్యఅతిథిగా రిటైర్ ఎస్ఐ హరినాథ్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం మాటా ్లడుతూ అంబేద్కం భారతదేశం కోసం ఎన్నో సేవలు అందించారాని చిన్నతనంలోనే అంటరాని తనం కుల విచక్షతను ఎదుర్కొన్న వ్యక్తి దేశ విదేశాలుతిరిగేఎన్నో ఉన్నతమైన చదువులు చదివి పట్టుదలతో ఎన్నో పట్టాలు పొందిన మేధావి సమాజంలోఅంటరానితనుకుల వివక్ష నిర్మూలన కు సమాజంలో అందరూ సమానంగా ఉండాలని రాజ్యాంగాన్ని రచించిన యుగపురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ మాట్లా డుతూ రిజర్వేషన్ కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ దళిత గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేకమైనచట్టాలు రాసారని వాటిని అమలపరిచి పేద దళిత,గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని దళిత గిరిజనుల పట్ల చిన్న చూపుతో అణచవేతకు గురవుతున్నారని అణచివేసే దాని మీద చూపించే చొరవ దళిత గిరిజనులను అభివృద్ధి లో ముం దుకుతీసుకెళ్లేలా ప్రభుత్వాలు ముందుకు రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి పి ఎస్ మండల అధ్యక్షులు గుర్రప్ప, ఎం డి పి ఎస్ కోరు కమిటీ సభ్యులు,జిల్లా, నియోజకవర్గ మరియు మండలంనాయకులుగురుప్రసాద్, ఆదినారాయణ , వెంకటరమణ,ఆంజనేయులు, ఏపీ ఎమ్మార్పీఎస్ సద్దల రామచంద్ర, భాను, శివ దసరదరామయ్య, మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలిశెట్టి పెంచలయ్య అకాల మృతి

## మృతుని కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం

## బాధిత కుటుంబానికి తెలుగుదేశం అండ



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** సాలాబాద్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కలిశెట్టి పెంచలయ్య తిరుపతిలో అకస్మాత్తుగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనపై సమాచారం అందగానే బొబ్బిలి రాయుడు స్పందించి వెంటనే పార్టీ శ్రేణులకు విషయం తెలియజేశారు. ఆయన ద్వారా తెలుగుదేశం నాయకులు గజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలులకు సమాచారం చేరగా, పార్టీ నేతలు, కార్యకర్తల్లో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. దీంతో బొబ్బిలి రాయుడుతో పాటుగజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలు, ప్రతాప్‌రెడ్డి,ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, గజ్జల శ్రీనివాసుల రెడ్డి తదితరులు కలిసిసాలాబాద్గ్రామానికిచేరుకుని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పెంచలయ్య కుటుంబానికి తక్షణ సాయంగా గజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.30 వేల నగదు సహాయాన్ని అందజేశారు. కుటుంబ అవసరాలు, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరింత సహకారం అందించేందుకు పార్టీ ఉన్నత నేతల దృష్టికితీసుకెళ్లనున్నట్లువారుతెలిపారు. పెంచలయ్యసేవలను గుర్తుచేసుకు ంటూ నివాళులు అర్పించారు. "పెంచలయ్య కుటుంబం మన కుటుంబమే ప్రతి క్షణం పార్టీ అండగా ఉంటుంది" అని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రపంచ పీడిత వర్గాల హక్కుల పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పీడిత వర్గాల హక్కుల పోరాటయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు విజయభాస్కర్ పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశంలో పీడిత వర్గాలు ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలు హక్కుల ప్రసాదించి ఆత్మగౌరవాన్ని నింపిన మహోన్న త శిఖరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తాను కరిగిపోతే పీడిత వర్గాలకు హక్కుల ప్రసాదించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. పాఠశాల స్థాయి నుంచి భారత రాజ్యాంగాన్ని పాఠంగా అమల పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ పిఎన్ఆర్డిడబ్ల్యూఎస్ అధ్యక్షుడు వివికే రాఘవేంద్రరావు డివిఎంసి సభ్యులు రాజశేఖర్ బసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## కురబలకోట వ్యవసాయాధికారి వినూత

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలంలో 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు మండల వ్యవ సాయ శాఖ అధికారి వినుత ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర (2369 - 2389/100 కిలో)ప్రకారం కేంద్రాలకు తీసుకురావవచ్చు నన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు తగిన అధరాలు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, భూ పత్రాలు తీసుకురావాలన్నారు. అదేవిదంగా ప్రమాణిత తేమ శాతం నిబంధనలు పాటించాలి. ధాన్యం కొనుగోలు పూర్తిగా పారదర్శకంగా, రైతులకుఎటువంటిఇబ్బందులులేకుండాజరుగునట్లు అన్ని ఏర్పాట్లు చేయబడి నట్లు ఆమె తెలిపారు. మండలంలోని రైతు బంధువులు ప్రభుత్వాన్ని నమ్మి ధైర్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తరలించవచ్చునని, అందుకు తగిన అన్ని సదుపాయాలు ప్రభుత్వం రైతులకు కల్పించిందన్నారు.